

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 19 | మార్చి | 2023 | పేజీలు :4




## పల్లె ప్రగతికార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వేములపల్లి, మార్చి 18 (మనం న్యూస్)** :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. మండలంలోని వేములపల్లి గ్రామంలోని ఉపాధిహామీ పథకం నర్సరీ పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని అన్నారు. నర్సరీలో మొక్కల పెరుగుదలకు కావలసిన అన్ని రకాల చర్యలు చేపట్టాలని, విరివిగా పెరిగిన మొక్కలను రోడ్ల వెంట నాటాలని అన్నారు.

అదేవిధంగా క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి ఆహ్లాదకర వాతావరణ కల్పించేలా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఇక ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, ఎంపీడీవో అజ్మీరా దేవిక, ఎంపీఓ సంగీత, సర్పంచ్ చిర్ర మల్లయ్య ,కార్యదర్శి శ్రవణ్, ఫీల్ అసిస్టెంట్ తులసి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్థతతోనే పేపర్ లీకేజీ
### – టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్



**మర్రిగూడ, మార్చి 18 (మనం న్యూస్):** ప్రభుత్వ అసమర్థతతోనే టీఎస్పీఎస్సి పేపర్ లీకేజీ జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేపర్ లీకేజీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంమే బాధ్యత వహించాలని అన్నారు. 30లక్షల మంది నిరుద్యోగ యువకుల జీవితాలతో ప్రభుత్వ యంత్రాగం చెలగాటం ఆడుతున్నాదని అతను మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా సాధారణ వ్యక్తులు ఇంత పెద్ద ఘోరానికి పాల్పడతారా అని ప్రశ్నించారు. కేవలం ఇద్దరు వ్యక్తులు పేపర్ లీకేజీ చేసిందానికి టీఎస్పీఎస్సి కి సంబంధం లేదని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకుని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ను తొలగించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. దీనిపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ చేయించాలని నష్టపోయిన నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం ఆర్థిక సాయం 4లో...



## ముగిసిన వెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవాలు

**మేళ్ళచెర్వు,మార్చి18,మనంన్యూస్ః** మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమ శ్రీ నగర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీదేవిభూమి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి 25వ వార్షిక కల్యాణ మహోత్సవంలో భాగంగా చివరిరోజు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... ప్రతిఒక్కరూ అధ్యాత్మిక భవాని కలిగి ఉండాలని, సేవగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం స్వామివారికి మంగళ శాసనములతో అహోబిల చిన్న జీయర్‌స్వామి, దయానందస్వామి సమక్షంలో ఉత్సవమూర్తులకు 108 అష్టోత్తరశత, కలశాభిషేకము, బ్రహ్మోత్సవ పూజకార్యక్రామాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇట్టి పూజ కార్యక్రమంలో మైహోం పరిశ్రమ చైర్మన్ డా. జూపల్లి రామేశ్వర్‌రావు కుమారి దంపతులు, వైస్ చైర్మన్ వినోద్‌రావ్‌భార్గవి దంపతులు, ఎండి రంజితరావు, డైరెక్టర్ రాముర‌ావుమేఘన దంపతులు, డైరెక్టర్ శ్యామురావు, మునగాల రామ్మోహన్‌రావు, అరుణ, తెలంగాణ రాష్ట్ర ప్యాక్టరీస్ డైరెక్టర్ రాజగోపాల్‌రావు పద్మావతి దంపతులు, పరిశ్రమ యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రావు దంపతులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**పెన్‌పహాడ్, మార్చి18(మనం న్యూస్)ః** రైతు రుణమాఫీ చేస్తాఅని చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు దేశ సంపదను కొంత మంది కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తు రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా భారత్ జోడో పాదయాత్ర స్ఫూర్తితో పటేల రమేష్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో అభియాన్ మహా పాదయాత్ర శనివారం 29వ రోజు మండల పరిధిలోని రంగయ్యగూడెంకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మిక వర్గాల యొక్క తెలంగాణ అకాంక్షను గుర్తించిన సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రసాదించారని తెలిపారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల, గుంటకండ్ల గత తొమ్మిది సంవత్సరాలుగా తమ సంపాదనపైన దృష్టి పెట్టి సామాన్యుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని తుంగతుర్తికి చెందిన జగదీష్‌రెడ్డిని అక్కున చేర్చుకొని



సూర్యాపేట నుండి రెండు సార్లు గెలిపించిన ప్రజలకు మంత్రిగా ఎనాడైనా, ఏ గ్రామానికి ఆయన విచ్చేసి ప్రజల సమస్యలు ఏమిటని పరిశీలించాడా అని నిలదీశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షఫీ, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, స్వామినాయుడు, ఫరూక్, నామ ప్రవీణ్, యాట ఉపేందర్, బెల్లకొండ శ్రీరాములు, ఎంపీటీసీ పవన్, గద్దల నాగరాజు, వెంకట్‌రెడ్డి, మండలి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు సాయం అందని గడప లేదు : ఎమ్మెల్యే గొంగిడి సునీత



**గుండాల, మార్చి 18 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో సర్కారు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని గడపలేదని ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు అందేలా చూస్తున్నారని తెలిపారు ప్రజలకు ఇంకా ఏమైనా చేయాలని నిరంతరం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు రైతులు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో ఉచిత కరెంటు ఇస్తూ సాగునీరు అందిస్తూ రైతుబంధు రైతు బీమా తో కుటుంబాలను ఆదుకుంటున్నారని తెలిపారు మహిళలకు వైద్యం అందించడానికి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం రోజున మహిళలకు 8 రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి కత్తుల శ్రీనివాస్ కుంచాల అంజిరెడ్డి మాదిరబోయిన రామళ్లు పాల్గొన్నారు

## వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్



**త్రిపురారం, మార్చి 18 (మనం న్యూస్)** : త్రిపురారం మండలంలోని రాగడప గ్రామ వాస్తవ్యుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు – మంగమ్మ గార్ల ద్వితీయ కుమార్తె హారిక – లీలామోహన్ సాయి ల వివాహ వేడుకకు హాజరై నూతన వదు వరులను ఆశీర్వదిస్తున్న తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ గారు, నిడమనూర్ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్, బిఆర్ఎస్ త్రిపు రారం మండల పార్టీ అధ్యక్షులు బహునుతల నరేందర్ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు అనంతరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మడుపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కిషన్‌కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

**మర్రిగూడ, మార్చ్ 18 (మనం న్యూస్)**: మండలంలోని రాజపేట తండా గ్రామ పంచాయతీ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంపాల జయప్రసాద్ తండ్రి జంపాల కిషన్ వారం క్రితం అరోగ్యం క్షీ ణి ంచ డ ంతో మరణించగా అతని కుటుంబ సభ్యులను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శనివారం స్వయంగా అతని ఇంటికెల్లి అతన్ని, కుటుంబ సభ్యులను పరామర్శించి కిషన్ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మర్రిగూడ ప్యాక్స్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ నున్సవత్ సక్కుబాయి బిచ్చు నాయక్ నాయకులు గోపి నాయక్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.




## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**మర్రిగూడ, మార్చి 18 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక విజయ గార్డెన్స్ లో రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల బీజేపీ నాయకులు శ్రీ రావుల రాములు గౌడ్ మేనకోడలి వివాహ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, టియుడబ్ల్యూజేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె రవి గౌడ్, టిడిపి మునుగోడు ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డిలు, హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఈదులకంటి బిక్షం, టీడీపీ మండల నాయకులు పగడాల లింగయ్య, బీజేపి నాయకులు జమ్మల వెంకటేష్ గౌడ్, బడేటి జంగయ్య, బూరెల రఘు, యాదయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

**బీబీనగర్, మార్చి 18 (మనం న్యూస్)** : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక పంచాయతీ కార్యదర్శి ఒంగేటి సత్తిరెడ్డి– భాగ్య వేణి, కుమారుడు భరత్ రెడ్డి– శ్వేత, మనుమరాలు వెన్నెల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తమ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ధర్మకర్తలు బచ్చు అశోక్ కుమార్ గుప్తా, డబ్బికార్ రాజేశ్వర్, మెరుగు శివ కుమార్ గౌడ్ , కోఆప్షన్ మెంబర్ మడుపు రాకేష్ , బురుగుపెల్లి రాజు సాగర్, డబ్బికార్ సందీప్, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సేవా దృక్పథంతో హాస్పిటల్ నిర్వహించాలి

### – ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, మార్చి 18 (మనం న్యూస్)** : అందని ద్రాక్షగా ఉన్న కార్పొరేట్ వైద్య సేవలు పేదలకు సైతం అందించాలని కోదాడ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం పట్టణంలోని హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లతో కలిసి అరుణ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభించిన కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్న కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో పేద మధ్యతరగతి వర్గాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం శుభసూచకం అన్నారు.కార్పొరేట్ వైద్యం నగరాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కోదాడలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలు అందించి అరుణ హాస్పిటల్ యాజమాన్యం మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. కోదాడకు చెందిన డాక్టర్లు ఇతర దేశాలకు వెళ్లకుండా జన్మభూమి,పుట్టిన ఊరులోనే వైద్య సేవలు అందించాలని వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు కొండ రాంబాబు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్,ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి,టిఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,డీఎస్పీ వెంకటేశ్వర రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,కే ఎల్ ఎన్ ప్రసాద్,కారింగుల అంజి,కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్,బెజవాడ శ్రావణ్,మేదర లలిత,అలవాల అపర్ణ వెంకట్,ఖదీర్,వంటిపులి శ్రీనివాస్,సంపేట ఉపేందర్ గౌడ్,గంధం పాండు పాల్గొన్నారు.



## పోలీసు కళాబృందం

### షీటిమ్స్‌తో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**ఋతుంగతుర్తి, మార్చి18(మనం న్యూస్):** ఇంఛార్జి సూర్యాపేట డీఎస్పీ పరికె నాగభూషణం ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎస్ఐ డానియల్‌కుమార్ సహకారంతో తుంగతుర్తి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో షీటీమ్స్ గురించి సైబర్ నేరాలపై శనివారం అవగాహన మానవ అక్రమ రవాణా గురించి, మహిళలు మరియు పిల్లల భద్రత, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబందం చేత షీటీమ్స్ మహిళ భద్రత రక్షణ, మానవ అక్రమ రవాణా లింగ వివక్షత గురించి 100డైల్ గురించి సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్ సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930, సెల్ ఫోన్‌ల ద్వారా కాలిగే అనార్ధల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి ఎస్ఐ డానియేల్, సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, ఏఎస్ఐ రామకోటి, షీ టీం సిబ్బంది కానిస్టుబుల్ శివరాం, ప్రిన్సిపల్ శ్యామలత, సిబ్బంది మురారి సైదులు, సతీష్, నరేందర్, విజయ్, కళాబృందం ఇంఛార్జిలు యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, కృష్ణ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎస్ఎంఓ పరీక్షలో స్టేట్ టాపర్ గా ఎస్ ఆర్ ప్రైమ్ విద్యార్థి

**నల్లగొండ, మార్చి 18 (మనం న్యూస్)** : ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్, స్టేట్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ప్రైమ్ పాఠశాల విద్యార్థి స్టేట్ టాపర్ గా నిలిచినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న టీ. యక్షిత్ రెడ్డి స్టేట్ టాపర్ గా నిలువగా ఖమ్మంలో జరిగిన ఈ పోటీలలో ఖమ్మం జిల్లా సెషన్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. ఎస్ ఆర్ ప్రైమ్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఏవో సరితా రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు యక్షిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.






## చెక్కు అందజేత

**తుంగతుర్తి మార్చి 19 మనం న్యూస్:** మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పులుసు వెంకన్నకు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ చోరువతో రూ. 60వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం ఉప్పలయ్య, వీరబోయిన రమేష్, పులుసు ఉప్పలయ్య, యాదగిరి, రామకృష్ణ, యాదగిరి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**సూర్యాపేట టౌన్ మార్చి 19 మనం న్యూస్:** పట్టణంలోని 11వ వార్డు రాయినిగుడెంలో తెలంగాణ సాయుధపోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతరాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గోంటారని పేర్కొన్నారు.

## కేసిఆర్, కేటిఆర్ దిష్టిబొమ్మల దగ్ధానికి పిలుపు: చెవిటి

**సూర్యాపేట టౌన్ మార్చి 19 మనం న్యూస్:** ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాలు లీక్ చేయడం, ఉద్యోగ నియామకాలను అపహస్యంగా పరిణమించాయని, అడ్డగోలుగా అవినీతి, డబ్బులతో ఉద్యోగాలను అమ్ముకుంటున్నారన్నారు. సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ వీటిపై నైతిక బాధ్యతను తీసుకుని రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా మృత్యుంజయ మహాలింగా ప్రతిష్ట

**నాగార్జునసాగర్, మార్చి 18 (మనం న్యూస్)** :నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో అదనంగా శివ మహదేవ పరివార దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శాస్త్రబద్ధంగా శివ పంచాయతన రీతిలో మృత్యుంజయ మహాలింగ ప్రతిష్టతో పాటు 108 శివలింగాలు, పార్వతీదేవి, గంగా భవాని, సిద్ధి వినాయక, సుబ్రహ్మణ్యస్వామి,సూర్య భగవానుడు, అయ్యప్ప స్వామి ,నందీశ్వర దేవతామూర్తుల ప్రతిష్ట మంత్రోచ్చారణలతో ,ప్రత్యేక పూజలతో నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ప్రత్యేకమైన పూజలు, హోమాలతో పంచ గవ్యాభివాసంలతో ప్రధాన అర్చకులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో రాధాకృష్ణమాశాస్త్రి, రాదయ్యాచార్యులు, రామాంజనేయ శర్మ ,వెంకట శర్మలా సహకారంతో దేవతామూర్తుల ప్రతిష్టా కార్యక్రమాన్ని వైభవముగా నిర్వహించారు,రేమెళ్ళ నారాయణమూర్తి, ఎం



హనుమంతరావు,త్రిమూర్తులు మిహిర ప్రియ, నల్గొండ ఎల్లయ్య, అనిల్ కుమార్ దంపతులు మరియు భక్తుల సహకారంతో నిర్వహించిన పూజా కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## దేవస్థానం ఆధ్వర్యంలో వనవాసం నేడు

**చింతపల్లి మార్చి 18(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) బైపాస్ రోడ్డు సమీపంలోని ఈదుటగంటి లక్ష్మీపతి మామిడితోటలో ఆదివారం భక్తులకు వనవాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థానపాలక మండలి ఛైర్మన్ మల్లోజు జగన్‌చారి శనివారం తెలిపారు. ఈ మేరకు గొడుకొండ్ల, వెంకటేశ్వరనగర్(మాల్)లోని ఆర్యవైశ్య, వర్తక వ్యాపార, పరిశ్రమల వారు, అన్నీ వర్గాలకు చెందిన ప్రజలందరూ మధ్యాహ్నం 1 గంటలకువనవాస భోజన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఆలయ కమిటీ ధర్మకర్తలుమాస మంజుల భాస్కర్, అండేకార్ హరిప్రసాద్, రాచమళ్ల కార్తిక్, రాజురెడ్డి పాల్గొన్నారు.

## చింతపల్లి మండల కేంద్రంలో భక్తుల రద్దీ

**చింతపల్లి మార్చి 18(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ సాగర్ ప్రధాన రహదారి సమీపంలోని గట్టు మైసమ్మ మతా ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహకులు గ ండికోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలోఆదివారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు భక్తులంతా ఉత్సవాల్లో అమ్మవారి దర్శనం చేసుకోవడం వల్ల సుఖసంతోషాలతో ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నాగారం, మార్చి 18(మనం న్యూస్):** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి తొండ గ్రామానికి చెందిన సుంచు నర్సింహ(32) వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన బైక్‌పై తుంగతుర్తి



గ్రామంలో ఉన్న తన అత్తగారింటికి వెళుతూ మార్గమాద్యలో ఫణిగిరి శివారులో బంధం మైసమ్మ గుడి దగ్గర బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న కల్వర్ట్‌కు తగలడంతో తలకు బలమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. పోస్ట్‌మార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఉండగా ఆమె ఆరు నెలల గర్భిణీ కావడంతో కుటుంబంలో విషాదచాయలు ఆలుముకున్నాయి.



## సంక్షేమ పథకాలు అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**చింతపల్లి మార్చి 18(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలుఅర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలంలోని పలు శుభాకార్యక్రమాల్లో పాల్గొని శనివారం విలేకర్లతో ముఖాముఖీ ఏర్పాటు చేశారు.అడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మీ, ముస్లీం మైనార్టీ సోదరిమణుల కోసం షాదీముబారక్, ఆసరా పింఛన్లు ఏర్పాటు చేసి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలవడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, భీమా వంటి పథకాలు ఏర్పాటు చేసి దేశానికీ రైతే రాజు అనే పదానికి శ్రీకారం చుట్టిన ఏకైక సీఎం కేసీఆర్‌కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి ఎంపీటీసీ సభ్యులు పొగాకు శ్రీశైలం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాదేపల్లి పులిరాజ్ గౌడ్, ఉడుత అక్రంయాదవ్, మేతరి యేసు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి: సీడీపీవో లావణ్యకుమారి

**చింతపల్లి మార్చి 18(మనం న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి అన్నారు. చింతపల్లి మండలంలోని ధైర్యపూరి తండా అంగన్వాడీ కేంద్రంలో ఆదివారంచిన్నారులకు అన్నప్రాశన, అక్షరభ్యాసం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ..కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందించి చైతన్య పరిచేందుకు టీచర్లు కృషి చేయాలన్నారు. సమయపాలన పాటించి బాధ్యతాయుతంగా పని చేసినప్పుడే ఉద్యోగంలో మంచి గుర్తింపు లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, టీచర్ సంతోష పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### – బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి..

**బీబీనగర్, మార్చి 18 (మనం న్యూస్) :** అనారోగ్య బారిన పడిన నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి



చెందిన అజయ్ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 30వేల చెక్కును సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్, మంద నాగేంద్ర బాబు, బీఆర్ఎస్ మండల కార్మిక విభాగం అధ్యక్షుడు వాకిటి రాజేశ్వర్ రెడ్డి , పార్టీ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్ , గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిన్నగల్ల అశోక్, ఉపాధ్యక్షులు పెంటబోయిన వేణు, పార్టీ సీనియర్ నాయకులు కడెం అశోక్, మంద శ్రీశైలం, బద్దం మాధవ రెడ్డి, నాయకులు ఎండి అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడితో మారుతున్న ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు

### – ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్

**బీబీనగర్, మార్చి 18 (మనం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ం ా ్ప ్ ో ఖ ల



మారుతున్నట్లు ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా భట్టుగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీపీ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదేవి రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పనులకు శంఖుస్థాపన

**మాడుగులపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండలం మాచనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూర నలభై లక్షల నిధులతో రామాలయం చెన్నకేశవ దేవాలయ పనులకు ఎమ్మెల్యే నోముల



భగత్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గోలి దశరథ రెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ దశరథ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పగిళ్ల సైదులు, నిడమనూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిలీప్ కుమార్, యాదగిరి రెడ్డి, వార్డ్ నెంబర్ జోగు జానయ్య, కుందూరు లింగారెడ్డి, తుమ్మల బక్క రెడ్డి, దర్శనం శీను, కొండేటి నరసింహ, దర్శనం నాగయ్య, కొండేటి సంజీవ, బొప్పని శ్రీను ,గొడుగు రమేష్, పగిళ్ల మహేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ఏకాదశి పూజలు

**హుజూర్‌నగర్, మార్చి18, మనం న్యూస్:** బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం పాల్గుణ మాసం బహుళ ఏకాదశి సందర్భంగా స్వామివారికి 5వ సహస్రనామ పాల పుష్పార్చన భక్తులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి సహకారించిన బోనాల శ్రీనివాస్‌రావు చంద్రకళ దంపతులను స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు. అనంతరం భక్తులకు



తీర్థప్రసాదములు వితరణ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణ్‌రావు, అర్చకులు ముడుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమారాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి, సిబ్బంది కిరణ్, రమేష్, గోపాల కృష్ణ, వేణు, వెంకటి, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన



**జాజిరెడ్డిగూడెం, మార్చి18(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం కొత్తగూడెం గ్రామంలో ప్రభుత పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబందంచే ఆటపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సూర్యాపేట ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వెన్నల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో దేవాలయంలో సీసీ నిర్మాణ పనులు చేయించిన సర్పంచ్, వార్డు సభ్యులు



**జాజిరెడ్డిగూడెం, మార్చి18(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, వార్డు సభ్యులు చింతల దీపికసురేష్, గోగుల మమతరాంమ్మూర్తి, చెనగాని యాగానందంలు తమ సొంత ఖర్చులతో వడ్డేర కులస్తులు నిర్మించుకున్న ఎల్లమ్మ దేవత గుడి చుట్టూ సీసీ రోడ్డు వేయించడం జరిగిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి బంగారి ఆనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొప్పుల సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, బొమ్మరబోయిన రాంమ్మూర్తి, పెద్ది శ్రీనివాస్, నర్సింగ వెంకటేశ్వర్లు, కుంభం నాగరాజు, ఈదుల రాములు నిమ్మల యాదయ్య, లోడంగి నాగరాజు, చిన్నన్న, నరేష్, సైదులు వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగులుకు పేస్కేల్ జిఓ విడుదలపై హర్షం

**నేలకొండపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** సెర్ప్ ఉద్యోగులకు ప్రభుత్వం పే స్కేల్ జీవో నెంబర్ 11 విడుదల చేయడం పట్ల ఉద్యోగులు సిబ్బంది శనివారం హర్షం వ్యక్తం చేశారు. సెర్ప్ ఉద్యోగుల చిరకాల కోరికను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంతో ఉద్యోగులు, సిబ్బంది ఒకరినొకరు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల సమాఖ్య నందు ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ లు పెద్దపాక వెంకటేశ్వరరావు, పి. నాగమణి, బానోత్ మోహనరావు, సురేఖ, మంగమ్మ, వెంకటరావమ్మా, వై. నాగమణి, అకౌంటెంట్ జయమ్మ, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి, విఓఏ లు శైలజ, నాగమణి, సునీత పాల్గున్నారు.

## మండ్రాజుపల్లి సొసైటీ చైర్మన్ తోటకు సన్మానం

**నేలకొండపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** మండ్రాజుపల్లి పిఏసిఎస్ చైర్మన్ తోట వెంకట్రావును శనివారం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం శాలువతో ఘనంగా సన్మానించారు. సొసైటీ పరిధిలోని రైతులు, లబ్ధిదారుల నుండి రుణాల వసూళ్లలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు వారి అవసరాల మేరకు రుణాలను అందించడంతో పాటు వాటిని సకాలంలో వసూలు చేస్తూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సొసైటీ చైర్మన్ తోట వెంకట్రావు కృషి ప్రశంసనీయమన్నారు.

## ఎంపీపీ నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే



**తుంగతుర్తి, మార్చి 18 (మనం న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి శనివారం స్థానిక శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ మరియు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గుజ్జా దీపికయుగేందర్‌రావు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గుడిపాటి సైదులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని దుర్గయ్య, గోపగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**తిరుమలగిరి, మార్చి18(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటిలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి, హోమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఐఏఎస్.డీఈఓ, ఎంఈవో, జడ్పీఛైర్‌పర్సన్, ప్రిన్సిపల్ వివిధ హోదాలలో భారీ ర్యాలీతో పాఠశాలకు వచ్చారు. తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో మహనీయులు అంబేద్కర్, జ్యోతిబాపూలే తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థుల పాత్రలను అద్భుతంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బత్తిని నగేష్, ఉపాధ్యాయులు నరేష్, పాష, సతీష్, సలీం, యాదగిరి, పీటర్, కళ్యాణి ఉపేంద్ర, అరుణ, ఉష, వినోద, సరస్వతి, అనిత తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**తిరుమలగిరి, మార్చి18(మనం న్యూస్):** మండలంలోని తొండ గ్రామ సర్పంచ్ నెమరుగొమ్ముల శాతవాహనరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్న సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమురగొమ్ముల స్నేహలత, నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన జడ్పీటీసీ, సొసైటీ చైర్మన్, బీఆర్ఎస్ బృందం..



**కొణిజర్ల, మార్చి 18 (మనం న్యూస్) :** వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశానుసారం శనివారం జడ్పీటీసీ పోట్ల కవిత, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, బీఆర్ఎస్ నాయకులు కలిసి కొనిజర్ల మండలంలోని అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిసీలించడానికి పెద్ద మునగాల రెడ్డిగూడెం కొండ వనమాల,పాత కాచారం, కొత్త కాచారం,చిన్న మునగాల తదితర గ్రామాలలో పర్యటించి అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించినారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పిటిసి పోట్ల కవిత మాట్లాడుతూ తుఫాను కారణంగా ఎక్కువశాతం కొణిజర్ల మండలంలోనే పంట నష్టం జరిగిందని ,అకాల వర్షం తీరని నష్టం కలగజేసిందని ప్రభుత్వం నుండి తగు విధంగా సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే రాముల నాయక్ దృష్టికి తీసుకువెల్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చి రైతులు కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, కో ఆప్షన్ మెంబర్ మౌలానా, ఎంపీటీసీ మార్కపూడి అంబేద్కర్, చిన్నమునగాల సర్పంచ్ కాంపెల్లి స్వప్న , గోపవరం ఉప సర్పంచ్ గుర్రం వెంకటేశ్వర్లు, పూనాటి బాబురావు, చింతనిప్పు బాబు, చెరుకుమల్లి మోహన్ రావు, వనమా వెంకటేశ్వరరావు, తాత పవన్, నగేష్, రామయ్య, శ్రీను, కాకర్ల కృష్ణ, గోసు సాయిబాబా, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, రమేష్, వేణు, డాన్ బాబా, నాగేశ్వరరావు, భాస్కర్, బైరెడ్డి సత్యం, మాదినేని రాంబాబు, వెంకటేశ్వర్లు కృష్ణ నరసయ్య ఇల్లూరి వెంకటేశ్వర్లు, కాచారం సర్పంచ్ రంగు సత్యనారాయణ, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ అసమర్థతతోనే పేపర్ లీకేజీ

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని కోరారు. పేపర్ లీకేజీ పై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించకపోవడం దారుణం అన్నారు. కెసిఆర్ తన కూతురు కవిత లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కుపోతే మంత్రివర్గ సమావేశం పెట్టి చర్చించిన ముఖ్యమంత్రి లక్షలాదిమంది యువత జీవిత సమస్య అయిన పేపర్ లీకేజీ పై కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. న్యాయ విచారణ జరిపించి దోశలను శిక్షించి పారదర్శకంగా షెడ్యూల్ ప్రకారము పరీక్షలు నిర్వహించలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మర్రిగుడెం మండల పార్టీ కన్వీనర్ దోమల వెంకన్న, గట్టుప్పల్ మండల కన్వీనర్ నెట్టు శ్రీకాంత్ నాయకులు పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, కొట్టాం జంగయ్య, దేవరకొండ సత్తయ్య, ముత్యాలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలు, పుస్తెమెట్టెలను అందజేసిన వైస్ ఎంపీపీ



**నాగారం, మార్చి18(మనం న్యూస్):** నాగారం మండల కేంద్రానికి చెందిన వి3 డిజైనర్ వద్దిగళ్ల ఉపేందర్-మౌనిక నవ వధువరుల వివాహానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం వైఎస్ ఎంపీపీ గుంటకండ్ల మాణిమాల చేతుల మీదుగా పట్టు వస్త్రాలు, పుస్తె మెట్టలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ప్రజలకు సాయం చేయడం కృషి మంత్రి జగదీష్‌రెడ్డి ఎంతో కృషి చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, బాలస్వామి, మధు, లక్ష్మయ్య, మహేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.